
కథ

# విశ్వాసం

సి. వేణు



ఆ ఊరి పేరు చీకటిపల్లె. పేరుకు తగినట్లు చీకటి దుప్పటి కప్పుకుని పడుకొంది ఆ పల్లె. పడుకొన్నది ఆ పల్లె మాత్రమే కాదు; పల్లెచుట్టూ పరచుకొన్న పంటపొలాలు, పర్వత సానువులుకూడా. అప్పటివరకూ నక్కబావలు మేళకచేరీ ఆగిపోయింది. కబోదివాని కనుపాపలకు వెలుతురుపూలు పొదిగే మిణుగురులు సైతం తమ కాగడాలను ఆర్పి నిద్రలోకి జారుకొన్నాయి. పిల్లలకోడి నడిమింటికి వచ్చింది. కృత్తికా నక్షత్ర సముదాయాన్నే రైతు తన పరిభాషలో పిల్లల కోడి అంటాడు. అప్పటికి సగంరాత్రి దాటింది.

నిద్ర మానవుల గుండెగాయాల్ని మాన్పే మత్తుమందు. కంటికి కూరుకురాజంటే బతుకులోని తీపి కలలకు తావెక్కడిది?

ఎందుకు చెబుతున్నానంటే పల్లె నిద్రించినా పంటపొలాలు, పర్వత సానువులు నిద్రాముద్రితాలైనా నిద్రించకుండా, నిద్రరాకుండా తపిస్తున్న నారాయుడును గురించే.

నారాయుడు ఊరు విడచి ఊరు వచ్చినవాడు! ఊరి చివర ఉన్న పూరిపాకలో నివసిస్తున్నాడు. కూలినాలి చేసే భార్యతో జీవిస్తున్నాడు. గ్రామంలో మంచివాడుగా, కష్టజీవిగా, మాటపై నిలిచే మంచిమనిషిగా పేరు తెచ్చుకున్నాడు. కండపుష్టితో బలిష్ఠంగా ఉంటాడు.

ఊరి చివర మాగాణి భూమిలో ఏపుగా పెరిగి, కంకుల భారంతో వంగిన వరిపొలాల్ని సిగ్గుబరువుతో తలను వంచిన పెండ్లి వడుచును చూచినట్లు భావించి పులకించిపోతాడు. తన పొలంలో ఇలాంటి పంటల్నే పండించాలని అనుకొంటాడు. కొమ్మలతో, రెమ్మలతో విస్తరించి చిటారు కొమ్మలలో మిఠాయి పొట్లాలను వేలాడదీసినట్లు కాయల బరువుతో వంగిన బేనిషా, బంగినపల్లి, మల్గోబా, నీలం మొదలైన మామిడి చెట్లను చూచి తనూ మామిడివనాన్ని పెంచాలనుకొంటాడు. పొలాలగట్లపై పచ్చిగడ్డిని మేస్తూ పాలు చేపిన పొదుగుల్తో నడయాడే పాడిపశువుల్ని చూసి తనూ అలాంటి పశువుల్నే పెంచాలనుకొంటాడు.

తాను రాగిపంట వేస్తే వెన్నుమీద గువ్వ నడవాలనీ, తన పొలంలో పండించిన గుమ్మడిపండు నెత్తి కెత్తుకుననే మగవాణ్ణి మట్టి కరిపించాలనీ అనుకునేవాడు.

ఇంతకీ నారాయుడికి సొంతంగా భూమి లేదు. తను శాశ్వతంగా కన్నుమూస్తే పూడ్చడానికి ఏడుజానల నేల లేకపోయినా జానెడు నేల కూడా స్వీయార్జితం లేదు. అయినా నారాయుడి కోరికలకు పగ్గాలు లేవు. 'కోరికలే దుఃఖానికి మూలం' అన్నాడు బుద్ధభగవానుడు.

దిక్కుల చివరల వరకు విశాలంగా పరచుకొన్న మైదానాలన్నీ తనవే అన్న భ్రమ నారాయుడిది. తనూ భూమి సంపాదించుకోవాలి. తన కండల్లోని నరాల బిగువును పరాయివారి పొలాల్లో వ్యయం చేయటం కన్నా, తన భూమిలో వ్యయం చేయాలనే నిర్ణయం నారాయుడిది.

కన్ను మూసినా, కన్ను తెరచినా భూమి తల్లి పాదమంజీరాల చిరుసవ్వడి అతనికి వినిపించినట్లయ్యేది. తను ఒక రైతుగా జీవించాలి. తన భూమిలోనే తనకు ఏడు జానల గుంత తవ్వాలి. తన సొంతభూమిలోని మట్టిలోని మట్టితో తాను కలిసిపోవాలి అనుకొంటున్నాడు. ఎప్పుడో కోడి కూసే జాముకు, తూరుపున పటమెగిరే వేళకు నారాయుడి రెప్పలు నాట్య రంగస్థలం మీద నిద్ర తన నాట్యముద్రలను ప్రదర్శింపసాగింది.


❄ ❄ ❄

ఆ రోజు ఉన్నట్లుండి క్షితిజరేఖకు అత్యంత సమీపంనుండి కావచ్చు...చండప్రచండంగా, ఎంతో వేండ్రంగా సన్నని ఈల, మృత్యుహేలను తలపిస్తూ వినిపించసాగింది. పొలందగ్గర వరి పురుల దగ్గర కావలి ఉన్న నారాయుడిని ఎవరో తట్టిలేపినట్లు చివుక్కున లేచి కూర్చున్నాడు. రాబోయే జలప్రళయానికి అది సంకేతమని నారాయుడిని పూర్వానుభవం హెచ్చరించింది.

అంతవరకు తన పొలం పక్కన నది ప్రశాంతంగా సముద్రంవేపుగా పరుగులు తీస్తున్నది. అకస్మాత్తుగా ఆ నదిలోని నీళ్లు ఎదురెక్కి వస్తున్నాయి. సాగర తరంగాల మరణ మృదంగాల హోరు వినిపించసాగింది. నారాయుడి వెన్నుబాములో వణకు ప్రారంభమయ్యింది. గాలివేగం హెచ్చింది. పెదవులకు తగిలిన తడిలో ఉప్పు రుచి కూడా హెచ్చింది. నారాయుడు ప్రకృతిలో క్షణక్షణానికి మార్పులను గుర్తించాడు. ఉప్పెన విరుచుకొని పడబోతోంది. కత్తులు ఝుళిపించినట్లు మెరుపులు, పిడుగులు పడినట్లు ఉరుములు వెంటనే చింతకాయలు విదిలించినట్లు కుండపోతగా వర్షం ప్రారంభమయ్యింది. దూరంగా పోటెత్తిన సాగర తరంగ ఘోష.

నారాయుడు భయంతో ఊరివైపుగా పరుగెత్తసాగాడు. ఈ రోజుతో భూమిమీద తనకు నూకలు చెల్లినాయి. భార్య, పిల్లలు, ఇల్లు, వాకిలి, ఊరు, పొలాలు...సర్వం నీటిపాలు. ఇది తిరుగులేని సత్యం అనుకొన్నాడు. అది పొద్దుగూట్లో అవురే హిరణ్యవేళ. చీకట్లు ముసురుకొంటున్నాయి. గాలివేగానికి ఎత్తిన కాలు నేలకు ఆనటం లేదు. వరిపురులు గాలిలో చెక్కర్లు కొడుతున్నాయి. చెట్లు కూకటివేళ్లతో పెళ్లగించుకుని కూలిపోతున్నాయి. ప్రాణభయంతో రైతులు గ్రామంవైపుగా పరుగెత్తుతున్నారు. ఎడ్లు, పాడి పశువులు, పక్షులు ఆర్తనాదాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇక కోళ్లఫారా అందామా... వాటి రూపురేఖలే లేవు. అవి సంఘమరణానికి ప్రతీకలు. సర్వత్ర మృత్యు విలయ తాండవమే.

ఊరు ఎట్లు చేరుకున్నాడో నారాయుడికే తెలియదు. తన ఇల్లున్న చోట మొండిగోడలు కన్నీరు కారుస్తున్నాయి. ఊరికి ఊరంతా మొలలోతు నీళ్లలో మునిగివుంది.



## కోరిక తీరింది

**బాలీవుడ్** నటి మహిమాచౌధరి బి.ఆర్. చోప్రా తీస్తున్న 'బాగ్‌బాఁ' చిత్రంలో ఒక అతి చిన్న పాత్ర చేస్తున్నది. హీరోయిన్‌గా వుంటూ అట్లాంటి పాత్ర చేయటం సబబేనా అని ఓ అభిమాని అడిగితే, "చిన్నదే అయినా చాలా ప్రాధాన్యం గల పాత్ర అది. అసలు సంగతేమిటంటే, నా అభిమాననటుడు బిగ్ బీ అమిత్‌జీ గారితో కలిసి చేయటం నా చిరకాలవాంఛ. అదీ కాక ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్‌తో 'ఓమ్ జయ్ జగ్‌దీశ్'లో చేశాను. అమిత్‌జీ సెట్ల మీద చాలా నైస్‌గా వుంటారు. ఆయనను గమనించి ఆయనతో 'మిమ్మల్ని చూస్తుంటే మీ అబ్బాయిలాగే అనిపిస్తున్నారు' అన్నాను కూడా. ఆయన ఆ మాట విని ఆశ్చర్యపోయారు. అందరూ ఆయన కొడుకును ఆయనలా వుంటారంటారట" అంటుంది మహిమ. దీని భావమేమి?

ఎన్.

భార్య ఏమైనట్లు? కొడుకు ఏమైనట్లు? ఇంటికి ఆ వైపున గల డాబా ఇల్లు చేరుకొన్నాడు. అక్కడ భార్య కనిపించింది. సగం ప్రాణం వచ్చింది. కుమారుని జాడే లేదు. తక్కిన ఇద్దరు పావలు హాస్టలులో ఉండి చదువుతున్నారు. వారెట్లున్నారో? ఇరుగుపొరుగువారి జాడే లేదు. జలదిగ్బంధంలో, జలప్రళయంలో మానవుడు నిర్మించుకున్న నాగరికత తునాతునక లైంది.

మూడవరోజు ఈ ఝంఝామారుతం, సముద్రపు హోరు, ఉప్పెన జోరు తగ్గింది. అనూరు సారథి రథచక్రాలు భూమార్గం పట్టినాయి. ఎక్కడ చూచినా పశువుల కళేబరాలే. కుళ్లిన మానవ మృతదేహాలే. కనుచూపు మేర నీళ్లే. సర్వం పోగొట్టుకొన్న అభాగ్యుల కన్నీళ్లే.

వారం రోజులు దాటినా చేతికి అందివచ్చిన కొడుకు ఆచూకీ తెలియలేదు. తుపాను, ఉప్పెన తగ్గింతర్వాత తమ పొలాలను వెతుక్కుంటూ రైతులు బయలుదేరారు. వారికి తమ పొలాల జాడే తెలియలేదు. నది ఎక్కడనో తెగింది. రైతుల తాడు తెంచింది. తన వరీవాహిక ప్రాంతాన్ని, మార్గాన్ని మార్చుకొని ఏమీ ఎరుగని అమాయకుడిలా నెమ్మదిగా ప్రవహిస్తూ ఉంది. నారాయుడి పొలంలో పెద్ద ఏరు హోరెత్తింది. ప్రవాహపు తీవ్రత నారాయుడి నేలను లోతైన నదిగా మలుచుకొనింది.

చేసేది లేక బతుకుతెరువును, కన్నబిడ్డను వెతుక్కొంటూ తిరిగి తిరిగి చివరకు చీకటిపల్లె చేరుకొన్నాడు నారాయుడు.

సొంతభూమిని సాగుచేసి, చక్కని పంటలు పండించి ఆకొన్నవారికి అన్నం పెట్టే నారాయుడు చీకటిపల్లెలో రైతుకూలీగా స్థిరపడ్డాడు. ప్రకృతి విలయ తాండవం వల్ల సర్వస్వం పోగొట్టుకొన్న నారాయుడికి భూమి మీద వల్లమాలిన మమత. ఏ విధంగానైనా కష్టపడి సొంతానికి భూమిని సంపాదించుకోవాలి. ఇదే వాని జీవితలక్ష్యం.

❊ ❊ ❊

చీకటిపల్లెలోనే కాదు. ఆ పాయకట్లోనే మోతుబరి రైతు కోనేటిరాయుడు. రాయశబ్దానికి తగినట్లు నాలుగైదు చెరువుల కింద ఆయకట్టంతా ఆయనదే. ఊరి మధ్యనున్న అతని ఇల్లు ఇల్లు కాదు. సర్వసాధన సంపత్తితో నిండిన దుర్భేధ్య శిలాదుర్గం. తాటిచెట్టంత ఎత్తయిన ప్రహరీ. ప్రహరీకి తగిన సింహద్వారం. ఎకరా విస్తీర్ణంలో భవన సముదాయం. దేవుని మూలలో కొండారెడ్డి బురుజంత ధాన్యపు ఇలారం. ఆ రాకాసి కడుపులో ఎన్ని పుట్ల ధాన్యం ఉంటుందో లెక్కకు అందదు. ఆ గరిసె కింద ఉన్న తూములోనుండి ఎంత ధాన్యం తవ్వుకొన్నా కాళీ పడినట్లు ఎవరూ చూడలేదు. ఏడు చెరువుల కింద పండిన వరిధాన్యం పూరా ఆకలిజాన్ని నింపుతూనే వుంటుంది.

## డైరెక్టరైన కోరియోగ్రాఫర్

అందట బాలీవుడ్ కోరియోగ్రాఫర్ ఫరాఖాన్. ఇప్పుడు ఫరాఖాన్ శారూఖ్‌ఖాన్ సొంత చిత్రం 'మైం హూం నా?'కు దర్శకత్వం వహిస్తున్నది. దర్శకురాలు కావాలనే కోరికతో మరో దర్శకుడు మన్సూర్‌ఖాన్‌కు అసిస్టెంట్‌గా



చేరింది ఫరా. కానీ ఓ రోజు కోరియోగ్రాఫర్ సరోజ్‌ఖాన్ సమయానికి రాకపోతే, మన్సూర్, ఫరాను "పహలా నశా" గీతానికి కోరియోగ్రాఫ్ చేయమన్నాట్ట. 'చలో, ఇదైనా బాగానే వుంది' అనుకున్న ఫరా, అట్లా కోరియోగ్రాఫర్‌గా స్థిరపడింది. పదేళ్ల తరువాత చాలా ఆలస్యంగానైనా దర్శకురా లవుతున్నందుకు సంతోషిస్తున్నది.

ఎస్.

సగానికి సగం తాలుకా అతని కనుసన్నలలో మెలుగుతూ ఉంటుంది. చీకటిపల్లె సామ్రాజ్యానికి అతడు తిరుగులేని సామ్రాట్టు; కోనేటిరాయుడు.

చేతికి బంగారు కంకణం, కాలికి వెండికంటె, చెవుల్లో మురుగులు, ఒళ్లంతా ఎలుగుబంటిలా వెంట్రుకలు, మెలితిరిగిన మీసకట్టు, కుంచెపోసి కట్టిన పంచెకట్టు...ఇటు నాగరికతకు, అటు అడవిమెకానికి ఉన్న పోలికలున్న కోనేటిరాయుడు కొలువు తీరిన అరుగుమీద ఒరుగు దిండ్ల పక్క గదుల్లో బాకులు, బందూకులు, నాటుబాంబులు రాత్రింబగళ్లు నిద్ర మేలుకొనే ఉంటాయి.

నారాయుడు రాయుడి పొలాల్లోనే పనిచేస్తున్నాడు. కూలిడబ్బు కోసం వెళ్లి తిరిగివస్తున్న నారాయుడిని రాయుడు గట్టిగా కేకేసి పిలిచాడు.

"ఒరే నారిగా! నీ చెవుల్లో చెట్లేమైనా మొలిచాయా? నీ యక్కా! గబుక్కున ఇట్లా రారా" అన్నాడు రాయుడు. 'నీ యక్కా' అన్నమాట గుండెల్లో కలుక్కుమని నాటినా పాతతరం మనిషిని భావించి నారాయుడు గునుగు పరుగుతో వెళ్లి రాయుడి ముందు నిలుచున్నాడు. "నాయాలా! నీకు మంచి చేయాలనుకొన్నాన్రా! ఇదిగో పట్నంపోయే బాట పక్క ఏనుగ్గుండు ఉందే...దానిపక్క నీకు అయిదెకరాల బంజరుభూమిని పట్టా ఇస్తున్నాను. ఇస్తున్నానంటే ఇచ్చినట్లే లెక్క.

"ఒరే! పూసాటుగా ఇస్తాననుకున్నావా? ఆ పప్పులేం మాకాడ ఉడకవు. ఆ బంజరు పొరంబోకు భూమిలో చెట్లు కొట్టి, మిట్టలు, పుట్టలు చదును చేసి, రాళ్లు, రప్పలు ఏరి గట్టు చేసి నీళ్ల సదరానికి భూమిని లాయఖు చేసి నా పరం చెయ్యాలి.

"ఆ తర్వాత...వింటున్నావా? దాని పక్క రోడ్డు నానుకొని ఉన్న అయిదెకరాలు సాగులోకి తెచ్చుకో. పుత్ర, పౌత్ర వంశపారంపర్యంగా, దానాది విక్రయాలకు యోగ్యంగా అనుభవించుకో వలసింది.

"అన్ని విధాల తగినవాడివని ఎవరో చెబితే ఇస్తున్నా. సరేనా. తగరారు తెస్తే తల ఉండదు. పోరా పో" అని ఉరిమాడు రాయుడు. చివరగా "కరణమోడిని చెక్కబంది చెప్పమను. వాడి ఎదాన ఏమైనా ఏడుపు" అన్నాడు.

భూమి పేరు చెప్పగానే నారాయుడి ఒళ్లంతా పూలపరిమళంతో గుబాళించింది. ఈ రోజు నుంచి తాను అయిదెకరాల భూమికి ఆసామి. చస్తే పూడ్చడానికి ఏడు జానలేం ఖర్మ?! అసలైన సేద్యం ఇకపైననే చేస్తాను అనుకొని కరణమయ్య చూపిన చిట్టడవిలాంటి భూమిలో కోనేటిరాయుడి కోసం భూ మహాయజ్ఞాన్ని ప్రారంభించాడు.

❊ ❊ ❊

'కిల్లిల్లో...కిల్లిల్లో!' ఒకటే కిలారింపు.

చీకటిపల్లె జనాలకు ఏం పూనకం వచ్చిందో,

ఏం పోయేకాలమో? ఎవరిచేత చూచినా బరిసెలు, బందూకులు, బాణాకర్రలు, గొడ్డండ్లు, వేటకొడవండ్లు...ఎవరిమీదికో ఈ దాడి చాలా మందికి తెలియదు. అందరూ పరుగెత్తున్నారు. తామూ పరుగెత్తాలి.

చెరువుల్లో చేపల మహసూలు విషయమై చీకటిపల్లె కోనేటిరాయడికి, బోయపల్లె రామయ్యకు నిన్న చిన్న గొడవ జరిగింది. పాతకక్షల నిప్పు గుప్పుమంది. పదిమంది తలకాయలు పగిలాయి. కొందరికి కాళ్లు, చేతులు విరిగాయి. ఆ రాత్రి రాయడివైపు మనిషిని ఎవరో తెగ నరికారు.

'రక్తానికి రక్తమే' అన్నాడు రాయుడు. 'బలి...బలో బలి' అంటూ మూడువందల గడప లున్న జనాలు బోయపల్లెపై విరుచుకపడ్డారు. రాయడి కొడుకులు నలుగురు తమ అనుచరులతో జీపుల్లో నాటు బాంబులు నింపుకొని బయలుదేరారు.

పొలం చదును చేసే పనిలో ఉండి పొద్దు గూట్లో అమరేవేళకు ఇంటికి వస్తున్న నారాయుడిని రాయడి కొడుకులు అతడిని గడారుతో బాటు బోయపల్లె మీదికి తరిమారు. అది హిరణ్యవేళ. ఆకాశం నిప్పులు నెరపిన కళ్లెంలా ఎరుపెక్కి ఉంది.

బోయపల్లెను తగలబెట్టేస్తున్నారు. నాటుబాంబులు పగులుతున్నాయి. వ్యవసాయ బావుల్లోని కరెంటు మోటార్లను పగుల గొడుతున్నారు. చెరకుతోటలు బుగ్గి అవుతున్నాయి. అరటి తోటలు నేల కొరుగుతున్నాయి. అడ్డుపడిన వారు తెగి పడుతున్నారు. క్షణాల్లో, క్షణికావేశంలో జరగకూడని మారణహోమం జరిగిపోయింది. అక్కడి కక్కడే నాలుగు శవాలు తేలాయి. కొన ఊపిరితో, రక్తం మడుగులో కొందరు మూలుగుతున్నారు. ముందెప్పుడో మునిరామయ్య చీకటిపల్లెపై జరిపించిన మారణకాండకంటె ఇది చాలా తక్కువ అన్నారు అనుభవజ్ఞులు. చేపల మాసూలు కాసంత కారణం మాత్రమే. పాత పగల ప్రతీకారమే ఇందుకు ప్రధాన కారణ మన్నారు.

సంయమనం కోల్పోయి కక్షలతో, కార్పణ్యాలతో ప్రశాంత గ్రామీణ జనజీవనం కలుషిత మయ్యింది. కవోష్ణరక్తం కలయంపి చల్లిన గృహ ప్రాంగణాల్లోకి అభద్రతా భావం తొంగి చూడసాగింది. ఎప్పుడు, ఏం జరుగుతుందో అని మామూలు జనాలు భయం

## తిరగబడిన కథ

సాధారణంగా బాలీవుడ్ తారలంటే పడి చచ్చే జనం మనకు తెలుసు. కానీ తాము కూడా బాలీవుడ్ తారామణులంటే పడి చస్తామని మన క్రికెట్ క్రీడాకారులు నిరూపించారు. ఏస్ స్పిన్నర్ హర్భజన్‌సింగ్‌కూ, మాస్టర్ బాట్స్‌మన్ యువరాజ్‌సింగ్‌కూ రెండు పోలికలున్నాయి. మొదటిది ఇద్దరికీ ఫస్ట్ లవ్



క్రికెట్టే. అది సహజాతిసహజం. మరి రెండోది? ఇద్దరికీ ఒకే బాలీవుడ్ నటీమణే సెకండ్ లవ్! ఆమే మాజీప్రపంచసుందరి, నేటి టాప్ నటి ఐశ్వర్యారాయ్. అయినా ఈ పంజాబీ యువకులకు బెంగాలీసుందరి మీద ఇదైందేమిటో? హాయ్ రబ్బా!

ఎస్.

గుప్పిట్లో బిక్కుబిక్కుమని బతుకులు వెళ్లదీస్తున్నారు.

సాయంకాలానికల్లా పోలీసు జీపులు గ్రామాన్ని చుట్టుముట్టాయి. ఇంత ఆలస్యానికి కారణం అంతుపట్టటం లేదు. గ్రామంలో కనబడిన వారినంతా చితకబాది లారీల్లోకి కుక్కినారు.

ఒక్క బందూకు పేల్చకుండానే, బాంబులు విసరకుండానే, కడకు భుజం మీది గడారు నేల దించకుండానే బోయపల్లెకు వెళ్లిన నారాయుడి చేతులకు అరదండాలు పడినాయి. పందకు పై చిలుకు వ్యక్తుల్ని నగరంలోని పోలీసు స్టేషనుకు తోలుకొనిపోయారు. వారం రోజుల తర్వాత కండీషన్ బైలుపై విడుదలైన వారికి రాయుడు అభయ మిచ్చాడు. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డేస్తా నన్నాడు. అందరూ రాయడికి జేజేలు పలికారు. చేయని నేరానికి ప్రతిరోజు పట్నానికి వెళ్లి చేవ్రాలు చేసి రావటం, ఈ ఊబిలో ఇరుక్కోవటం నారాయుడికి మనస్తాపం కలిగించింది. భూమిని చదును చేసే పని మందగొడిగా సాగుతూ ఉంది.

కోర్టుకు తిరుగుతూనే రాయడిపంతు అయిదెకరాల చేను సాగుకు లాయఖు చేసి అతనికి అప్పగించిన రోజు తనకు ఇంకా జ్ఞాపకమే. అతని కన్నుల్లో కృతజ్ఞత భావం కాకుండా క్రూరత్వం బుసలుకొడుతుంది. కన్నులు చెంద్రనిప్పులు చల్లుతున్నాయి.

"సాధించావురా, నారిగా! ఇకపై బాటపక్క అయిదెకరాల భూమి ఈనాటి నుంచి నీది. పోరాపో" అని కుక్కలాగా మొరిగాడు.

ఇక తనవంతు చేను తనకు ఏడుపు మిగిల్చింది. కట్టుకొన్నది తన మాటకు అడ్డం చెప్పదు. గొడ్డులా పనిచేస్తుంది. మల్లెలు తూరుపెత్తే చిరునవ్వు స్థానంలో దిగులు గూడుకట్టుకున్న దాని ముఖంలో కళ తరిగింది. దాన్ని తలుచుకొంటేనే గుండె చెరు వవుతుంది.

చెక్కుబండి ఏర్పాటు చేసుకుని ఎకరాలకు ఎకరాలు తీరుస్తున్నాడు. చిట్టడవిలాంటి బంజరును వ్యవసాయయోగ్యంగా మలుస్తున్న శిల్పి నారాయుడు. తాను త్వరలో అయిదెకరాల భూమికి ఆసామి. వంశపారంపర్యంగా తన బిడ్డలు భూమితల్లి చల్లని చూపులో జీవిస్తారు. తన భూమిలో సీతమ్మ తాండవ మాడుతుంది అని అనుకొంటూ ఉండగానే ఈ అవాంతరం గుడ్లగూబలా తన తలపై వాలింది.

నాలుగేళ్లుగా ఓ పెద్ద గంగజాతరలా పల్లెకు, పట్నంలోని కోర్టుకు కాలికి బలపం కట్టుకొన్నట్లు తిరుగుతున్నారు. ఈ రెండు గ్రామాల్లో పోలీసు పికెట్లు ఉన్నా, మరో రెండు హత్యలు జరిగాయి. ఆ కేసుల్లో మరో పాతికమంది కటకటాలు లెక్కపెడుతున్నారు.

ఇక రాయడి భవంతిలో అందామా.... మేకపోతులు తెగుతున్నాయి. మందు, విందు లేని రోజంటూ లేదు. రాయుడు ఒరుగుదిండ్ల అరుగుపైనుండి అడుగు కింద పెట్టలేదు. అతడి కొడుకుల సిగపూవు వాడలేదు. గ్రామం వల్లకాడిని జ్ఞాపకం చేస్తూ వుంది. బడిలో పిల్లలకు చదువు లేవు. గుడిలో దేవుడికి పూజ లేవు. పంతులు, పూజారి కేసులో ఉన్నారు. నారాయుడికి మాత్రం ఈ ఊబిలో కూరుకొని పోవటం ప్రాణం మీదికి వచ్చినంత బాధగా ఉంది. 'పగ అడంగించు టెంతయు శుభంబు అడంగునే పగన్ పగ' అంటారు తిక్కన మహాకవి శ్రీమదాంధ్ర మహాభారతంలో.

హత్యలు, గృహదనాలు, చెట్లు నరికివేయటాలు జరిగినట్లు నిరూపించటం జరిగినందున ఎనిమిదిమందికి ఏడేండ్ల కఠిన

కారాగారశిక్ష, పదిమందికి మూడేండ్ల కఠినశిక్ష, మరికొందరికి వెయ్యేసి రూపాయల అపరాధం విధిస్తూ, మరికొందరిని నిర్దోషులుగా నిర్ణయిస్తూ కోర్టు తీర్పు వెలువడింది. ఏడేండ్ల కఠినశిక్ష పడిన ఎనిమిదిమందిలో నారాయుడు కూడా ఒకడు.

చలిపులి పంజావిప్పి కండరాలను చీల్చి వేస్తున్నప్పుడు, తుఫానులు, వరదలు, ఉప్పెనలు అతని మనుగడను ప్రశ్నిస్తున్నప్పుడు నారాయుడు భయపడలేదు. తవ్వుతున్న బావిలో ఆరో మెట్టులో బావంతా బండ పడినప్పుడు అతడు దిగులుతో గొంతు కూర్చోలేదు. నిప్పులుచల్లే వేసవిలో, భోరున కురిసే వర్షంలో నీలాకాశం గొడుగుకింద, వల్లేరు కాయల వరువు మింద సేద్యం చేయటానికి వెరవలేదు. కాని పొలాల గట్లమధ్య భూమి తల్లి గుడిలో సేదతీరిన నారాయుడికి జైలంటే భయం పట్టుకుంది. కాయకష్టంతో కూడిన ప్రతిపనిని జైలరు నారాయుడుకి అప్పగిస్తున్నాడు.

కాలం ఎవరి కోసం క్షణం ఆగదుకదా? ప్రతిక్షణం చలనశీల మైనదే. కోట్లకు పడగెత్తిన వానికైనా, కూటికిలేని దరిద్రుడికైనా కాలం సమానమే. నారాయుడి సత్ప్రవర్తన కారణంగా అతనికి విధించిన జైలుశిక్ష ఏడాదికి తగ్గి అతడు జైలునుండి బయటపడ్డాడు.

ఆబోతు మూపురంలా పెరిగిన కండరాలు మంచుముద్దల్లా కరిగినాయి. పట్టుకర్రల్లా ఉన్న పిడికిళ్ల పట్టు సడలింది. అస్థిపంజరానికి తోలు కుట్టినట్లు కంపల తడికెలా మారినాడు నారాయుడు. నారాయుడు నడవటంలేదు. భూమిపై అతనికున్న మమకారం, అనుబంధం అతడిని చీకటిపల్లె వైపుగా నడిపిస్తూ వుంది.

భార్యాబిడ్డలకంటె భూమితల్లినే ఆ రైతు అధికంగా ప్రేమించాడు. ఆరాధించాడు. బాటపక్క ఏనుగుగుండు దగ్గర ఆగి ఇటు, అటు చూచాడు నారాయుడు. కోనేటిరాయుడి భుమికాని, తాను రెక్కలు ముక్కలు చేసుకొని తీర్చిన నేలకాని అతనికి కనబడలేదు. తెరచిన యమధర్మరాజు నోరులా పెద్ద ఇనుపగేటు, తాటి చెట్టంత, ప్రహరీగోడ, ఆకాశం ఎత్తు కొలిచేటట్లున్న పొగగొట్టం. నారాయుడికి అర్థం కాసాగింది. రాత్రి బడిలో తాను నేర్చుకొన్న అక్షరాలను కూడబలుక్కొన్నాడు. 'శ్రీ కోనేటిరాయుడి చెక్కెర ఫ్యాక్టరీ' అన్న అక్షరాలు రాబందుల్లా కొలువు తీరివున్నాయి. అతని కన్నుల్లో చీకటి, అతని బతుకులో చీకటి. అంతే కాక చెరకుపాలు కాగి కుతకుతలాడుతూ, పొగలు గక్కుతున్న పాకం అతనిపై వెల్లువెత్తినట్లయింది.

నారాయుడు ప్రాణాలు బిగబట్టి ఎట్లో ఇల్లు చేరుకొన్నాడు. "ఒసే నాగమ్మా! నేను ఎన్నోనాళ్లు బతకనే" అని భార్యాబిడ్డల్ని వాటేసుకుని కన్నీళ్లు కార్చాడు. "నేను, నాతోబాటు నువ్వు కండల్ని కరిగించి ఆరుకాలం పోరాడినా, భూమి తల్లికోసం బతుకంతా ముడుపు కట్టి సమర్పించినా చేరెడు భూమి సంపాదించుకో లేకపోయావు" అని వాపోయాడు.

నారాయుడి ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. "నేను చనిపోగానే నాకంటూ వున్న భూమిలో నన్ను పదిలపరచండి. రాయుడు అయిదెకరాల భూమి ఇవ్వకపోతే పోనీ...ఏడు జానల నేల ఇస్తే అయిదెకరాలు ఇచ్చినంత పుణ్యమని చెప్పండి" అని పలవరిస్తూ వారం తిరక్కుండానే నారాయుడు తిరిగిరాని లోకాలకు తరలి పోయాడు.



కోనేటిరాయుడు చక్కెర మిల్లు సింహద్వారం వద్ద తన కంచు విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం శిలావేదికను నిర్మించుకొంటున్నాడు. నాగమ్మ రూపెత్తిన శోకదేవతలా అతని దగ్గరకు వెళ్లింది.

"అయ్యా! నేను మాకు చెందిన అయిదెకరాల భూమిని అడగటానికి రాలేదు. నా భర్త చనిపోయాడు. భర్త చనిపోయిన నేను విధవరాలిని. వత్సని మీ చక్కెర మిల్లులో అడుగుపెట్టటం అరిష్టమని తలచినాను. నా భర్తను పూడ్చడానికి మా భూమిలో ఏడుజానల నేల ఇప్పించమని కోరుతూ నా కొడుకును పంపినాను. మీరు ఇవ్వనన్నారు. నా భర్త శవాన్ని వల్లకాటిలో దహనం చేసి ఆ బూడిదను ఈ మట్టిముంతలో తెచ్చాను. దీనిని పూడ్చడానికి జానెడు నేలను ఇప్పించండి" అని శోకపరివేదన మూర్తియై పసుపు గుడ్డతో వాసెనకట్టు కట్టిన 'చితాభస్మం' నింపిన మట్టిముంతను కోనేటిరాయుడి పాదాల వద్ద ఉంచింది కన్నీరు కారుస్తూ.

రాయుడు ఉగ్రుడై పట్టరాని కోపంతో చితాభస్మపు మట్టిముంతను బూటుకాలుతో తన్నాడు.

అది వేగంగా వెళ్లి అతడు తన విగ్రహం ప్రతిష్ఠించడానికి నిర్మిస్తున్న శిలావేదికకు తగిలి భళ్లున పగిలింది. ఆ చితాభస్మం వేదికపైననే కాదు; చక్కెర మిల్లు ఆవరణలో చెల్లా చెదురుగా పడింది. నాగమ్మ నేలకూలింది. నారాయుడు ఆత్రంగా తన వేలాది బాహువులతో తన భూమిని ప్రేమతో గుండెలకు అదుముకొంటున్నట్లనిపించింది. ■

## సిగరెట్లు మాన్పించే మోతాదు

**ధూమపానంతో** పక్కవారిని కూడా రోగాలకు గురి చేసే వారు రకరకాల పద్ధతులను పాటిస్తున్నారు పొగ తాగటం మానేయాలని. అవి నికోటిన్ పాచెస్, నాసల్ స్ప్రే లేదా గమ్ వంటివి. వీటిని వాడి కూడా పొగ తాగటం మానేయలేని వారి కోసం ఒక కొత్త సరకు మార్కెట్లోకి రాబోతూంది. దీని పేరు నికోటిన్ లాజెంజెస్. ఇది 2 నుంచి 4 మిల్లీగ్రాముల మోతాదులతో లభిస్తుంది. ప్రతి గంటా, రెండు గంటలకు ఈ మందును పీల్చుకోవాలి. వీటిని కూడా క్రమంగా తగ్గిస్తూ, ఆరు నెలలకు పూర్తిగా మానేయాలి. దీని వల్ల తలనొప్పి, నిద్రలేమి, వికారం వంటి దుష్పరిణామాలు కలిగినా వేరే ప్రమాదాలేమీ వుండవు.. యుఎస్‌లో అతి త్వరలో జనానికి అందుబాటులోకి వస్తుంది.

ఎస్.